- పానీపూరీలో క్యాన్సర్ కారకాలు
- పశ్చిమ బెంగాల్‌లో మహిళ పై దాష్టీకం
- ప్లాస్టిక్ చాపింగ్ బోర్డులతో శరీరానికి హాని!
- కే-పాప్ మ్యూజిక్ విన్నాడని బహిరంగంగా ఉరి
- లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ బరిలో అయోధ్య ఎంపీ

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 1.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 26 ‖ వెల (Price) రూ.6.50 | దశమి


సోమవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి ఉదయం 10-26 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: అశ్విని ఉదయం 6-26 వరకు, తదుపరి భరణి తెల్లవారుజామున 5-29 వరకు. వర్జ్యం: పగలు 3-39 నుంచి సాయంత్రం 5-11 వరకు. రాహుకాలం: ఉదయం 7-24 నుంచి ఉదయం 9-03 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-46 నుంచి పగలు 1-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: రాత్రి 12-51 నుంచి రాత్రి 2-23 వరకు.



గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థి నాయకుడు మోతీలాల్‌ను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో దేశపతి శ్రీనివాస్ తదితరులు

# అసెంబ్లీలో నిలదీస్తం

- మోతీలాల్‌కు హాని జరిగితే సర్కారుదే బాధ్యత
- ఆయనతో నిరాహార దీక్షను విరమింపజేయాలి
- నిరుద్యోగులతో సీఎం రేవంత్ చర్చలు జరపాలి
- రాసిచ్చిన బాండ్ పేపర్ సంగతేం చేశారు?
- నాడు రెచ్చగొట్టిన కోదండరాం ఏమైపోయారు
- మోతీలాల్‌ను పరామర్శించిన హరీశ్‌రావు
- విద్యార్థి నేతకు భారీగా పెరుగుతున్న మద్దతు

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ)/బన్సీలాల్‌పేట్: రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి వెంటనే నిరుద్యోగులతో చర్చలు జరపాలని, మోతీలాల్ నాయక్ ఆమరణ నిరాహారదీక్షను విరమింపజేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. వారం రోజులుగా నిరుద్యోగుల తరఫున ఆమరణ దీక్ష చేస్తున్న మోతీలాల్‌నాయక్‌ను ఆదివారం సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ › 3వ పేజీలో

## రాహుల్‌గాంధీ.. 2 లక్షల ఉద్యోగాలేవీ?

జాబ్ క్యాలెండర్ హామీ ఏమైంది?

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 3

## కాంగ్రెస్ నేతల అడ్డగింత

- గాంధీలో ఎమ్మెల్సీ బల్మూరికి చుక్కెదురు
- విద్యార్థి నేతలు, నిరుద్యోగుల నిరసన
- చర్చలు విఫలం.. మెత్తబడని మోతీలాల్
- సీఎంతో భేటీకి ఒప్పించాలని డిమాండ్

# క్యాబినెట్‌లో వివక్ష!

## ఉత్తర తెలంగాణ మంత్రులకు అప్రాధాన్య శాఖలు

- మంత్రివర్గంలో అత్యధికులు దక్షిణ తెలంగాణవారే
- సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్ అందరూ అక్కడివారే
- బీఆర్‌ఎస్ హయాంలో అన్ని జిల్లాలకు సమప్రాధాన్యం
- ప్రభుత్వం, పార్టీ తీరుపై సీనియర్ నాయకుల కినుక
- రాష్ట్ర క్యాబినెట్‌లో పలు జిల్లాలకు లభించని చోటు
- జీర్ణించుకోలేకపోతున్న నేతలు.. పెద్ద ఎత్తున విమర్శలు
- మిగిలిన ఆరు మంత్రి పదవుల్లో దక్కేవి ఎన్ననే చర్చ



హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): అధికార కాంగ్రెస్ పార్టీలో ఉత్తర తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారన్న విమర్శ, వాదన చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర మంత్రివర్గ కూర్పులో ప్రస్తుతం దక్షిణ తెలంగాణవారిదే ఆధిపత్యం కాగా, ఉత్తర తెలంగాణవారికి నామమాత్రపు శాఖలు దక్కినట్టు వాదనలు వినిపిస్తున్నాయి. తాజా మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష పదవి కేటాయింపులోనైనా ఉత్తర తెలంగాణవారికి అవకాశం దక్కుతుందా? అని ఆ ప్రాంత నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి కీలక పదవులు, కీలక శాఖలు దక్షిణ తెలంగాణకు చెందిన నాయకులకే దక్కాయి. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్‌తోపాటు రంగారెడ్డి, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలకు కూడా ఇప్పటివరకు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. త్వరలో జరుగనున్న మంత్రివర్గ విస్తరణలోనైనా ఈ రెండు జిల్లాలకు ప్రాతినిధ్యం లభిస్తుందా?, పీసీసీ పీఠం అయినా ఇస్తారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ సీట్ల సంఖ్యను బట్టి 18 మందికి మంత్రి పదవులు ఇవ్వవచ్చు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డితో కలిపి 12 మంది మంత్రులుండగా.. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. అయితే నాలుగింటిని మాత్రమే భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు తాజా సమాచారం. ప్రభుత్వంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవులతోపాటు కీలక శాఖలన్నీ దక్షిణ తెలంగాణకే దక్కాయన్నది ఉత్తర తెలంగాణ నేతల ఆరోపణ. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా › 5వ పేజీలో

### పీసీసీ పీఠమైనా దక్కేనా?

కనీసం పీసీసీ అధ్యక్ష పదవి అయినా ఉత్తర తెలంగాణకు దక్కుతుందా? అని ఆ ప్రాంత కాంగ్రెస్ శ్రేణులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ పీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్టు మొదటి నుంచీ ప్రచారం జరుగుతున్నది. ఉత్తర తెలంగాణకు కనీసం పార్టీ పదవిలోనైనా ప్రాధాన్యం కల్పిస్తారా? లేదా? అన్నది త్వరలో తేలనున్నది.

## రేవంత్‌రెడ్డికి ముకుతాడు!



- ఏకపక్ష నిర్ణయాలకు బ్రేక్.. నెగ్గిన సీనియర్ల మాట
- వలస నేతలకు మంత్రి పదవులు వద్దన్న అధిష్ఠానం
- నామినేటెడ్‌లోనూ సొంత నిర్ణయాలు ఇక చెల్లవు
- ఓడిపోయిన వారికి పదవులు ఇవ్వడం ఉండదు › 5
- పీసీసీ, మంత్రివర్గ విస్తరణలోనూ సీనియర్ల ముద్ర



# టీ20లకు గుడ్‌బై

## వీడ్కోలు పలికిన విరాట్, రోహిత్, జడేజా

- టీ20 ప్రపంచకప్ కల సాకారంతో రిటైర్మెంట్
- టోర్నీ గెలిచిన టీమ్‌ఇండియాకు 125 కోట్లు
- బంపర్ బొనాంజా ప్రకటించిన బీసీసీఐ

*సుదీర్ఘ భారత క్రికెట్‌లో ఒక శకం ముగిసింది! తమ అద్భుత ఆటతీరుతో కోట్లాది మంది భారతీయులను అలరించిన విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ, రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20లకు ఘనమైన ముగింపు పలికారు. వెస్టిండీస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఈ ముగ్గురు పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్టు ప్రకటించారు. యువ తరానికి తమ ఘనమైన వారసత్వాన్ని అందిస్తూ భారత్ తరఫున వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతామని పేర్కొన్నారు.*

*17 ఏండ్ల ప్రపంచకప్ కలను సాకారం చేసిన టీమ్‌ఇండియాకు బీసీసీఐ 125 కోట్ల బంపర్ ప్రైజ్‌మనీ ప్రకటించింది.* › 12

## ఆర్మీ, నేవీ చీఫ్‌లుగా క్లాస్‌మేట్స్!

- దేశ మిలిటరీ చరిత్రలో ఇదే తొలిసారి
- సైనిక్ స్కూల్‌లో కలిసి చదువుకున్న ఉపేంద్ర ద్వివేది, దినేశ్ త్రిపాఠి › 7



## నేటి నుంచే అమల్లోకి కొత్త న్యాయ చట్టాలు

- ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెక్స్ యాక్ట్‌కు చెల్లు
- ఇక జీరో ఎఫ్ఐఆర్.. ఆన్‌లైన్ ఫిర్యాదులు
- ఎలక్ట్రానిక్ మాధ్యమంలోనూ సమన్లు జారీ
- హేయమైన నేరాలకు సంబంధించిన క్రైమ్ సీన్లకు తప్పనిసరిగా వీడియోగ్రఫీ
- కేసు విచారణలో జాప్యం నివారణకు కోర్టులో రెండు వాయిదాలకే అవకాశం › 7

## ప్రైవేటుకు ఢిల్లీ తెలంగాణ టవర్!

- 24 అంతస్తుల నిర్మాణానికి రూ.500 కోట్ల ఖర్చు
- ప్రైవేటు డెవలపర్‌కు అప్పగించే అంశం పరిశీలన
- స్టార్ హోటళ్లతో ప్రభుత్వం సంప్రదింపులు

› 3

## 7న క్లాట్ నోటిఫికేషన్

డిసెంబర్ 1న పరీక్ష

› 7

## ఆన్‌లైన్ మాధ్యమంలో నీట్ యూజీ!

- వచ్చే ఏడాది నుంచి అమలు
- కేంద్ర ప్రభుత్వం యోచన

› 7



## అందని భరోసా.. రైతు ఆత్మహత్య

- దాటిపోతున్న సాగు సీజన్
- పెట్టుబడికి పుట్టని అప్పు
- పురుగుల మందుతాగి రైతు దస్రు బలవన్మరణం

› 5

# ఆటో యాప్ ఇంకెప్పుడు?

## టీ హబ్ ద్వారా ప్రత్యేకంగా రూపొందిస్తామన్న సీఎం రేవంత్

- 6 నెలలు గడుస్తున్నా ఇంకా మొదలుకాని కసరత్తు
- డ్రైవర్లను ఆదుకుంటామన్న హామీ అమలుకాని వైనం
- రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధమైన వివిధ సంఘాల డ్రైవర్లు



హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు రాకతో డ్రైవర్ల ఉపాధికి తొలి దెబ్బపడింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలు పస్తులతో కాలం వెళ్లదీస్తున్నాయి. ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని, డ్రైవర్ల సంక్షేమానికి టీహబ్ ద్వారా ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నీటి మూటలుగానే మిగిలాయి. ఫలితంగా వివిధ డ్రైవర్ల సంఘాల నేతలు రగిలిపోతున్నారు. ఐదు నెలలైనా › 2వ పేజీలో

*ఓలా, ఉబర్, ర్యాపిడో తదితర యాప్‌లతో డ్రైవర్లకు కమీషన్ల రూపంలో నష్టం చేకూరుతున్నది. ఉచిత బస్సుతో ఆటో, క్యాబ్‌లకు గిరాకీ లేదు. ఈ విషయాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. డ్రైవర్ల సంక్షేమ బోర్డు, ప్రత్యేక యాప్ ఏర్పాటుపై డిసెంబర్‌లో నాంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘాల నేతల సమక్షంలో హామీ ఇచ్చారు. ప్రత్యేక యాప్ అమలు దిశగా అడుగులే వేయలేదు. ఇప్పటికైనా అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతాం.*



*-నగేశ్, బీఆర్‌ఎస్‌కేవీ ట్యాక్సీ సెక్టార్ యూనియన్ అధ్యక్షుడు*



హైదరాబాద్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు జే లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు

## బిల్లులు ఇవ్వకుంటే ఉద్యమం

- రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,200 కోట్లు రావాలి
- అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసినం
- సర్కారు స్పందన లేక గవర్నర్‌కు వినతి › 3
- మీడియాతో సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు



## రహస్య విచారణలో లీకులెట్ల ఇస్తరు?

- జస్టిస్ నర్సింహారెడ్డి మీడియాతో ఎలా మాట్లాడారు?
- దర్యాప్తు సంస్థలను కాదని కమిషన్లంటే కాలయాపనే
- గ్యారెంటీల అమలు దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామా › 2
- కుంగిన పిల్లర్లు సరిచేయకుండా రైతులకు రేవంత్ అన్యాయం
- నిరుద్యోగులే కాంగ్రెస్ పాలకుల అధికార మదాన్ని దింపుతరు
- కాంగ్రెస్ సర్కారుపై విరుచుకుపడిన ప్రొఫెసర్ వినోద్‌కుమార్

## రాష్ట్రానికి పొంచి ఉన్న డెంగ్యూ ముప్పు

### ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక

- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పెరుగుతున్న కేసులు
- దోమల నివారణను పట్టించుకోని ప్రభుత్వం
- గ్రామాలు, పట్టణాల్లో పడకేసిన పారిశుధ్యం
- గతంలో ఏటా జూన్‌లో పల్లె, పట్టణ ప్రగతి
- దోమల నివారణతో రాష్ట్రంలో తగ్గిన కేసులు




**డెంగ్యూ లక్షణాలు**

- తీవ్రజ్వరం, తలనొప్పి, కండ్ల మంట
- చర్మంపై దద్దుర్లు, కండరాలు, కీళ్ల నొప్పులు
- అధిక దాహం, బీపీ పడిపోవడం
- ముక్కు, నోరు, మలం ద్వారా రక్తస్రావం

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు డెంగ్యూ ముప్పు పొంచి ఉన్నది.. ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదు కావొచ్చు.. స్వయంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ హెచ్చరిక జారీ చేసింది. దేశంలో ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదయ్యే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉన్నట్టు వెల్లడించింది. డెంగ్యూలోని నాలుగు ప్రధాన వేరియంట్లు డీఈఎన్వీ-1, డీఈఎన్వీ-2, డీఈఎన్వీ-3, డీఈఎన్వీ-4 తెలంగాణలో కనిపిస్తున్నాయని తెలిపింది. ఇందులో రెండు, మూడు వేరియంట్లు ఒకేసారి దాడి చేసే ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరించింది. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. దవాఖానల్లో అవసరమైన కిట్లు, మౌలిక సదుపాయాలు › 9వ పేజీలో

# యూఎస్‌కు వరంగల్ వస్త్రాలు

- బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రానికి కిటెక్స్
- 12 రాష్ట్రాలను కాదని ఇక్కడ పెట్టుబడి
- వరంగల్‌లో ఈ నెలలో ట్రయల్ రన్
- ఇక్కడ తయారయ్యే దుస్తులు అమెరికాకు
- తొలి దశలో 12 వేల మందికి ఉద్యోగాలు
- సీతారాంపూర్‌లో శరవేగంగా పనులు
- మొత్తం 50 వేల మందికి ఉద్యోగాలు లక్ష్యం




హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): నిన్న ఫాక్స్‌కాన్.. నేడు కిటెక్స్.. కేసీఆర్ హయాంలో ఏర్పాటైన పరిశ్రమలు క్రమంగా ఉత్పత్తికి సిద్ధమవుతున్నాయి. ఆగస్టు నుంచి ఉత్పత్తి ప్రారంభించేందుకు ఫాక్స్‌కాన్ ఏర్పాట్లు చేస్తుండగా, జూలై చివర్లోనే ట్రయల్ రన్ నిర్వహించేందుకు కిటెక్స్ పరిశ్రమ సన్నాహాలు చేస్తున్నది. ట్రయల్ రన్ విజయవంతమైతే ఉత్పత్తి ప్రారంభిస్తారు. చిన్న పిల్లల బట్టల తయారీకి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన › 2వ పేజీలో

## సదరం.. దారుణం

- అడ్డగోలుగా వైకల్య నిర్ధారణ పత్రాలు జారీ
- మెడికల్ బోర్డుల పరీక్షల్లో వెలుగుచూస్తున్న వైనం
- హెచ్‌హెచ్ క్యాటగిరీ చెకప్‌లోనే మరీ అధ్వానం
- సగానికి పైగా తిరస్కరణకు గురవుతున్న అభ్యర్థులు



హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో దివ్యాంగుల కోసం ఉద్దేశించిన సదరం సర్టిఫికెట్ల జారీ ఎంత దారుణంగా ఉన్నదో ఇప్పుడిప్పుడే బయటకొస్తున్నది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పదుల సంఖ్యలో బయటపడుతున్నాయి. సర్టిఫికెట్ల జారీలో క్షేత్రస్థాయి అధికారులు ఏమాత్రం పారదర్శకత పాటించడం లేదని తేటతెల్లమవుతున్నది. మరోవైపు ఈ తప్పుడు సర్టిఫికెట్ల జారీతో అర్హులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని దివ్యాంగుల హక్కుల సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలకు, ఉన్నత విద్యా, ఉద్యోగాల్లో దివ్యాంగులకు ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్ › 9వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 70 | 112 | 194 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 134 | 221 |

Conditions Apply.

Issued in the interest of consumers